తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
గురువారం
24- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500
Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna

# రెండో రోజు రూ.23 వేల కోట్లు



- పలు కంపెనీలతో కుదిరిన కీలక ఒప్పందాలు
- స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు రష్మి గ్రూప్ రూ. 12,500 కోట్లు
- రూ. 6 వేల కోట్లతో న్యూక్లర్ సంస్థ విద్యుత్ ప్లాంట్
- అమెరికా సంస్థ సర్గాడ్ 1,000 కోట్ల పెట్టుబడి
- బ్లైజ్ కంపెనీ ఆర్ అండ్ డీ విస్తరణ, లోరియల్ జీసీసీ

హైదరాబాద్, జనవరి 21 తరంగాలు :

: పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ వేదికగా జరిగే వరల్డ్ ఎకనా మిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న తెలంగాణ ప్రభు త్వం కీలకమైన ఒప్పందాలు చేసుకున్నది. పలు అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయి వేలాది కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. క్లీన్ ఎనర్జీ నుంచి బ్యూటీ టెక్, ఏఐ, ఏవియేషన్ వరకు నాలుగు కీలక రంగాల్లో వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన వరుస భేటీలు, ఒప్పందాలతో తెలంగాణను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం మరో పెద్ద వివరాలు2లో..



## ఎన్నికలకు రెడీ అంటున్న పార్టీలు

మున్సిపాలిటీలకు ఇన్చార్జులు నియామకం
కాంగ్రెసుకు మంత్రి కొండా సురేఖ జిల్లా ఎమ్మెల్యేలు,
బీఆర్ఎస్‌కు నామ, పువ్వాడ సండ్ర, కందాల

రఘునాథపాలెం జనవరి 21 తరంగాలు :

ఖమ్మం జిల్లాలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైనది ఒకవైపు ఎండలు వేడి ఎక్కువవుతుంది మరోవైపు రాజకీయ వేడి ఎక్కువవుతుంది ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఖమ్మం వివరాలు2లో..




## గ్రీన్‌లాండ్ స్వాధీనం తప్పదు

తక్షణమే చర్చలు జరగాలి
యూరప్?ను బెదిరించిన ట్రంప్?
డావోస్‌లో ట్రంప్ ప్రసంగం

దావోస్ : యూరప్ సరైన దిశలో ముందుకు సాగడం లేదంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మండిపడ్డారు. యూరప్‌ను తాను ప్రేమిస్తానని, అందువల్లే యూరప్‌కు మంచి చేయాలనుకుంటున్నానని వివరాలు3లో..

## గణతంత్ర వేడుకలే లక్ష్యం.

# 26-26 ఉగ్రదాడులు?



పాక్‌కు చెందిన జైషే మహ్మద్? ప్రణాళిక!..
కేంద్ర నిఘా వర్గాల హెచ్చరిక
ఢిల్లీ, కశ్మీర్, పంజాబ్ సహా కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు
రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి 21 తరంగాలు :

గణతంత్ర వేడుకలే లక్ష్యం గా పాక్ ఉగ్రవాదులు దాడులకు కుట్ర పన్నారా? అంటే నిఘా వర్గాలు అవుననే అంటున్నాయి. పాక్?కు చెందిన ఉగ్రసంస్థ జైషే మహ్మద్? భారత్?లో ఉగ్రదాడులకు ప్రణాళిక వేసినట్లు వెల్లడించాయి. ఈ నెల 26న జరగనున్న గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు వివరాలు2లో..

## శరవేగంగా ప్రాజెక్ట్‌ల నిర్మాణాలు పూర్తి చేయాలి

పాలమూరు--రంగారెడ్డి' పురోగతిపై సమీక్షించాలి
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి కోసం ప్రత్యేక విభాగం
తుమ్మిడిహట్టి బ్యారేజ్ డీపీఆర్‌కు వేగవంతంగా సర్వేలు, అధ్యయనం
కాళేశ్వరం పునరుద్ధరణ డిజైన్లు నెలలోపు పూర్తి
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



3 లో

# మేఘా స్కాం నీడలు!



- సీబీఐ దర్యాప్తునకు.. మేం సై
- సింగరేణిని కేంద్రానికి అప్పగిస్తే బాధ్యతలు తీసుకుంటాం
- మంత్రుల మధ్య వాటాల కొట్లాట
- రాష్ట్ర ప్రభుత్వం 47 వేల కోట్లు బకాయి ఎప్పుడిస్తారో చెప్పాలని లేఖ రాస్తా
- ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 21 తరంగాలు :

సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే కేంద్రం పరిశీలి స్తుందని, సింగరేణిని లాభాల బాటలో నడిపేందుకు తమకు అప్పగిస్తే.. ఆ బాధ్యతను చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం గా ఉందని కేంద్రమంత్రి కిషన్?రెడ్డి అన్నా రు. బీఆర్?ఎస్, కాంగ్రెస్?కు సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందని, వారు చేసిన విధ్వంసంతోనే లాభాల బాటలో ఉన్న సింగరేణి, నష్టాల బాటలో పయనిస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు మంత్రుల మధ్య వాటాల విషయంలో ఈ వ్యవహారం బయటికి వచ్చిందన్నారు.కేంద్రం, రాష్ట్రం, సింగరేణి మధ్య త్రైపాక్షిక వివరాలు2లో..



## మండ మెలిగె.. మేడారం వెలిగె!

సమ్మక్క సారలమ్మ జాతరకు అంకురార్పణ
కొనసాగుతున్న భక్తుల రద్దీ

మేడారం, జనవరి 21 తరంగాలు :

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు బుధవారం పూజారులు నిర్వహించిన మండ మెలిగే వేడుకతో అంకురార్పణ జరిగింది. మేడారం, కన్నెపల్లి గ్రామాల్లో మండ మెలిగే పండగ వేడుకల సందర్భంగా పూజారులు నిష్ఠతో గ్రామంలోని తమ ఇళ్లను శుద్ధిచేసి, వన దేవతలకు కోట్లాదిమంది దిష్టి తగలకుండా ఉండేందుకు గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. అలాగే గ్రామ పొలిమేరలు మామిడి తోరణాలతో అలంకరించారు. దుష్టశక్తులు దూరంగా ఉండేందుకు ప్రత్యేకంగా 'కట్టడి' పూజలు నిర్వహించారు.నియమనిష్టలతో ఆదిపరాశక్తి రూపాన్ని ఆవాహనం చేసుకోవడానికి, జాతర సజావుగా నిర్వహించడానికి మండమెలిగే పండగ నిర్వహించడం జరుగుతుందని ప్రధాన పూజారి సిద్ధబోయిన అరుణ్ కుమార్ తెలిపారు. ఆదివాసి సంస్కృతి, సంప్రదాయా లకు అనుగుణంగా డోలు వాయిద్యాలతో మండ మెలిగే వేడుకను నిర్వహించారు. కన్నెపల్లి సారలమ్మ గుడి, మేడారం సమ్మక్క గుడిని శుద్ధి చేసిన అనంతరం ముగ్గులు వేసి అందంగా తీర్చిదిద్దారు. మేడారం మహా జాతరకు వివరాలు2లో..

## వివేకా హత్యకేసులో తదుపరి దర్యాప్తు అవసరమా.. కాదా?

కచ్చితంగా ఏదో ఒకటి చెప్పండి
ఇప్పటివరకూ మీరు అస్పష్టంగా మాట్లాడటమే సమస్య
సీబీఐని ఉద్దేశించి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్? ఎంఎం సుందరేష్ వ్యాఖ్య



3 లో

# బ్రాండ్ ఉంటేనే పెట్టుబడులు

త్వరలోనే రాష్ట్రం నుండి గ్రీన్? అమోనియా ఎగుమతులు
అంతర్జాతీయ మీడియాతో చంద్రబాబు



అమరావతి
జనవరి 21 తరంగాలు :

: బ్రాండ్ ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.. దావోస్ పర్యటనలో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో బుధవారం ఆయన మాట్లాడుతూ, దీనిని దృష్టిలో ఉంచుకునే ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ను పెంచేందుకు అన్ని చర్యలు వివరాలు3లో..

# రెండో రోజు రూ. 23 వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి

అడుగువేసింది. దావోస్ వేదికగా తెలంగాణ అభివద్ధి కథ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.క్లీన్ ఎనర్జీ రంగంలో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ విద్యుత్ ప్రాజె క్ట్ నుంచి, ప్రపంచంలోనే తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్, ఏఐ--సెమీకండక్టర్ భాగస్వామ్యా లు, విమానయాన రంగంలో మెయింటెనెన్స్ రిపేర్ యూనిట్ల వరకు–వేల కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక రూ పురేఖలు మారనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో దావోస్‌లో జరిగిన కీలక సమావేశాలు, ఒప్పందాలు తెలంగాణను గ్రీ న్ ఎనర్జీ, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఇండస్ట్రీలకు గ్లోబల్ గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా చారిత్రాత్మక మలుపుగా మారాయి.కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుడక్టైల్ ఐరన్(డీఐ) పైపుల తయారీలో ప్ర పంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్, తెలంగాణలో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థి క వేదిక---2026 సదస్సులో భాగంగా దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని 'తెలం గాణ రైజింగ్' ప్రతినిధి బందం రష్మి గ్రూప్ తో కలిసి రూ.12,500 కోట్ల పెట్టుబడికి అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చు కుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఈ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.తెలంగాణ విభిన్న పరిశ్రమలతో బలమైన పారిశ్రామిక వ్యవస్థగా ఎదుగుతోందని, ముఖ్యంగా తయారీ రంగానికి ప్ర భుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన అన్ని సహాయాలు, బొగ్గు సరఫరా లింకేజీలు సహా అం దిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రష్మి గ్రూప్ ప్రమోటర్ సజ్జన్ కుమా ర్ పట్వారి, డైరెక్టర్ సంజిబ్ కుమార్ పట్వారి తెలంగాణ రైజింగ్ బందంతో భేటీ అయ్యా రు.స్టీల్ ప్లాంట్ లేబర్--ఇంటెన్సివ్ తయారీ విధానంతో పనిచేస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని డైరెక్టర్ సంజిబ్ కుమార్ తెలిపారు. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యంపై కూడా చర్చలు జరిగాయి. రష్మీ గ్రూపు ఆసియాలోని 40 దేశాలు, యూరప్, ఆఫ్రికా, ఉత్తర, దక్షిణ అమెరికా దేశాల్లో కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది6 వేల కోట్లతో రియాక్టర్ విద్యుత్ ప్లాంట్‌క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రూ. 6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడకట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక–2026 సమావేశాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు.ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ చైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈ ఓ, డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు2047 నాటి కి నెట్ జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడం లో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ప్రధానమ ని స్పష్టం చేశారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్, భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యం లో న్యూక్లర్ ప్రొడకట్స్ సంస్థ ఏర్పడింది. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలం గాణలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు (సుమారు 6,000 కోట్లు)అమెరికా సంస్థ సర్గాడ్ 1,000 కోట్ల పెట్టుబడి.విమానయాన రంగంలో పేరొందిన అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థ రాష్ట్రంలో మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్ నెలకొల్పనుంది. రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో దశలవారీగా రూ.1,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో సర్గాడ్ సంస్థ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా దావోస్‌లో సర్గా డ్ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ శ్రీనివాస్ తోట సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. తెలంగాణలో విమానాల నిర్వహణ, మరమ్మత్తులు, పునరుద్ధరణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ఆసక్తిని సంస్థ ప్రతినిధులు వ్య క్తం చేశారు. సర్గాడ్ సంస్థకు ఏరోస్పేస్, రక్ష ణ, ఆటోమొబైల్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో విశేష అనుభవం ఉందిఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ.. తెలంగాణను మూడు ప్రత్యేక జో న్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సేవల రంగానికి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), తయారీ రంగానికి పెరి అర్బ న్ రీజియన్ ఎకానమీ(ప్యూర్), వ్యవసా యం, గ్రీన్ ఎకానమీ కి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ(రేర్)లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పా టు చేస్తున్నామని , ఈ ప్రాంతాల్లో ఏదైనా ఒక చోట ఎంఆర్వో కేంద్రం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సంస్థ సీఈఓకు రేవంత్‌రెడ్డి సూచించారు. వరంగల్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి అత్యధిక ప్రోత్సాహకాలు అంది స్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చా రు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పెట్టుబడులతో తెలంగాణలోని ఎంఎస్ఎంఈలకు పరి కరాల తయారీ రంగంలో కొత్త అవకాశాలు వస్తాయని తెలిపారుబ్లైజ్ కంపెనీ.. రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరతెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ సంస్థ డేటా సెంటర్ అర్టిఫిషియల్ కం ప్యూటింగ్‌కు తక్కువ శక్తి వినియోగించే ఏఐ హార్డ్వేర్, ఫుల్–స్టాక్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో బ్లైజ్ కో ఫౌండర్ సీఈఓ దినాకర్ మునగాలా సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలు వేగవంతమవుతాయిఇప్పటికే బ్లైజ్ సంస్థ హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్, ఇంజినీరింగ్ సెంటర్‌ను నిర్వహిస్తోంది. తమ ఆర్ అండ్ డీ సెంటర్‌ను విస్తరించే పెట్టుబడులు, ప్రణాళికలపై ఈ సందర్భంగా చర్చ లు జరిగాయి. హెల్త్‌కేర్ దయాగ్నోస్టిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆటోమేషన్, ఎనర్జీ ఎఫిషియెన్సీ వంటి రంగాల్లో ఏఐ ద్వారా పరి ష్కారాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేసే అవకాశాలపై కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ.. తెలంగాణనుదశాబ్దాల్లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యానికి అత్యంత కీలకమని అన్నారఅర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్, హార్డ్వేర్, ఆటోమేషన్ రంగాల్లో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలోనే టెక్నాలజీ హబ్‌గా తెలంగాణ వృద్ధి సాధిస్తోందన్నారు. బ్లైజ్ సంస్థ హైదరాబాద్ ఆర్ అండ్ డీ యూనిట్ విస్తరణకు ప్రభుత్వం తగిన మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బా బు మాట్లాడుతూ. రాష్ట్రంలో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు చె ప్పారు. ఏఐ రంగంలో పెట్టుబడులు, పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది వ్యూహాత్మక కేం ద్రంగా పనిచేస్తుందన్నారు. ఏఐ గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారఏబీ ఇన్‌బెవ్ యూనిట్ విస్తరణకు సిద్ధప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సం స్థగా పేరుగాంచిన ఏబీ ఇన్‌బెవ్ తెలంగాణ లో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్ ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా దావోస్‌లో.. సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బందం ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్ సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# మేఘా స్కాం నీడలు!

మొదటి పేజీ తరువాయి

ఒప్పందం జరగాల్సిన అవసరముందని, భవిష్యత్తులో జరిగే టెండర్లు, ఇతర ప్రక్రియపై విస్తృతంగా చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సింగరేణిని ప్రక్షాళన చేయాల్సి ఉంద ని, సంస్థను బలోపేతం చేసేందుకు కేంద్రం ఎప్పుడూ సిద్ధంగా ఉందని, ముఖ్యంగా ఒడిశాలోని నైనీ బ్లాక్ వంటి కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపులో కేంద్ర చొరవ తీసుకుంటుంద న్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 వేల కోట్లు బకాయి పడింద ని, ఆ నిధులను ఎప్పుడిస్తారని ఆయ న ప్రశ్నించారు.బకాయిలు ఇవ్వాలని గత ప్రభుత్వానికి లేఖ రాశానని, మళ్లీ ఇప్పుడు క్రాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రాస్తానని ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలో జరుగుతున్న వ్యవహారంపై అత్యవస రంగా బోర్డు మీటింగ్ పెట్టి ఈ అంశాలపై చర్చించినట్లు ఆయన వెల్లడించారు. సింగరేణి భూములు ఆక్రమణకు గురవుతున్నా యని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారు తమ ఎమ్మెల్యేలకు సింగరేణి భూములను కట్టబెడుతున్నారని వ్యాఖ్యలు చేశారుబీఆర్?ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయని, గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేస్తే, ఇప్పుడు ఈ ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించి రద్దు చేసిందన్నారు. సింగరేణి మైనింగ్?కు ముందుకొస్తే బీఆర్?ఎస్ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని, నైనీ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సింగరేణి అస్తిత్వానికి ప్రమాదం ఏర్పండిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి టెండర్ల విషయంలో నెలకొన్న వివాదం నేపథ్యంలో బుధవారం కేంద్రమంత్రి కిషన్?రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.సమస్యల్లో సింగరేణి..గత కొన్ని రోజులుగా.. సింగరేణికి సంబంధించిన ఒడిశాలోని నైని కోల్ బ్లాక్?పై చర్చ జరుగుతోందని, 8 జిల్లాలకు పైగా విస్తరించిన సింగరేణి తెలంగాణ అభివద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్?ను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం.. సింగరేణి సంస్థకు నైని కోల్ బ్లాక్?ను కేటాయించిందని, 2015లోనే ఈ బ్లాక్ కేటాయించి.. కేంద్రం నుంచి రావాల్సిన అన్ని అనుమతులను సరైన సమయంలో అందించామన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే నైని కోల్ బ్లాక్ విషయంలో.. టెండర్లను ఆహ్వానించి.. ముఖ్యమంత్రి చివరి నిమిషంలో వెనక్కు తగ్గారని, ఇవాళ కాంగ్రెస్ కూడా.. అదే పద్ధతిలో.. టెండర్లను ఆహ్వానించి.. వెనక్కు తగ్గిందన్నారునైనీ బ్లాక్?కు తుది అనుమతులు వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన పద్ధతిలో పనులు చేపట్టాల్సింది పోయి ఆలస్యం చేసిందని, అనేక అక్రమాలు, అవినీతి జరిగినట్లు వార్తలు రావడం దురదష్టకరమన్నారు. బొగ్గు వెలికి తీయడం, బొగ్గు రవాణాకు సం బంధించి.. టెండర్లో.. 'సైట్ విజిట్ సర్టిఫికేట్' నిబంధనను సింగరేణి యాజమాన్యం.. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో చేర్చిందని కిషన్?రెడ్డి అన్నారు. సింగరేణిలో.. 'సైట్ విజిట్' నిబంధనను తప్పనిసరి చేసి..అవినీతికి బాటలు వేసి బొగ్గు వెలికి తీసే ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరంలేదని, కేవలం సెల్ఫ్ డిక్లరేషన్ ఉం టే చాలన్నారు. ఎన్?టీపీసీ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు.. సింగరేణి బొగ్గు తమకు వద్దని అంటున్నాయని. దీనిపై తెలంగాణ సీఎస్?కు లేఖ రాస్తామన్నారురాష్ట్ర అనుమతి ఉండాలిగా.. కోల్ బ్లాక్?కు సంబంధించి సీబీఐ దర్యాప్తు జరపాలి.. కేంద్రమంత్రి ఏం చేస్తున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారని, సీబీఐ దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఉండాలనే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీఆర్?ఎస్ నాయకులకు ఆయన కౌంటరిచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్?ఎస్ ఏం చేసిందని, కేంద్రానికి 49 శాతం భాగస్వామ్యం ఉన్న విషయాలు మరిచిపోయారా? అని ప్రశ్నించారు. కొన్ని సంస్థలకు, కొందరు వ్యక్తులకు లాభం చేసేలా వ్యవహరించిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. తాడిచర్ల కోల్ బ్లాక్?ను జెన్?కోకు కేటాయించి దీని మైనింగ్ చేసేందుకు సింగరేణి ముందుకొస్తే.. వారితో 'మేం పనిచేయలేమని లేఖ రాయించుకుని' ప్రైవేటు కంపెనీకి 25 ఏళ్ల టెండర్ కట్టబెట్టిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.బ్యాంకుల నుంచి డబ్బులు తెచ్చి జీతాలిస్తున్నారు.. దేశంలో ఏ కోల్ మైనింగ్ కంపెనీ కూడా.. ఈ స్థాయిలో ఇబ్బందుల్లో లేదని, సింగరేణి పట్ల, కార్మికుల సంక్షేమం పట్ల.. నాడు బీఆర్?ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీల చిత్తశుద్ధి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. బ్యాంకులనుంచి డబ్బులు తెచ్చి కార్మికులకు సింగరేణి జీతాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందన్నారు. సింగరేణిలో జీ11 గ్రేడ్ కోల్ అమ్మకం ధర.. టన్నుకు రూ. 4,088.. ఉంటే, ఇదే కోలిండియాలో.. జీ11 గ్రేడ్ కోల్ ధర రూ.1,605 మాత్రమే ఉందన్నారు.ాబట్టే.. సంస్థను నడిపేందుకు వారి వద్ద ధరలను పెంచడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదన్నారు. సింగరేణి కోల్ కొంటున్న జెన్?కో కూడా ప్రభుత్వ సంస్థనే కాబట్టి.. సింగరేణి ధరలు పెంచుకుంటూ పోతోందని, సింగరేణి బొగ్గు క్వాలిటీ.. 58 శాతం ఉండగా.. కోలిండియాలో బొగ్గు క్వాలిటీ 86 శాతంగా ఉందన్నారు. సింగరేణి అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడింది కాబట్టి.. క్వాలిటీ విషయంలో, రేట్ విషయంలో తప్పటడుగులు వేస్తోందని పేర్కొన్నారు. మేఘా స్కాం నీడలుసింగరేణిపై ఆధిపత్య పోరు టెండర్ రద్దు ప్రక్రియ కొత్త రాజకీయ యుద్ధానికి దారితీసింది. టెండ ర్లు కేంద్ర మార్గదర్శకాల ప్రకారమే జరిగాయని భట్టి విక్రమార్క సమర్థిం చుకోగా, బీఆర్?ఎస్ నేత హరీశ్?రావు సీబీఐ విచారణకు డిమాండ్ చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' విధానం ఏ ఇతర బొగ్గు సంస్థలో లేదని, ఇది కేవలం మేఘా కోసమే తెచ్చిన స్కాం అని ఆయన ధ్వజమెత్తారు. ఇదే నిబంధనలతో గతంలో 7 నుంచి –10 శాతం అధిక ధరలకు కట్టబెట్టిన మరో ఆరు సింగరేణి టెండర్లపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# ఎన్నికలకు రెడీ అంటున్న పార్టీలు

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ బిఆర్?ఎస్ పార్టీలు ఏదులాపురం,వైరా, కల్లూరు మధిర,సత్తుపల్లి లో ఎన్నికలు ఇన్చార్జిలను నియమించుకున్నారు.మరోవైపు చాప కింద నీరు లాగా బలంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలైన సిపిఐ సిపిఎం పార్టీలు కూడా సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్ ని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు వాళ్లకు బలంగా ఉన్నచోట పోటీ చేసి మిగతా చోట్ల ఎవరికి మద్దతు ఇవ్వాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు మిగతా పార్టీలైన బిజెపి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సైతం పోటీలో సిద్ధంగా ఉన్నాము అంటూ క్యాడర్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో మంచి జోష్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే హవా కొన సాగించాలని, బిఆర్?ఎస్ పార్టీ కూడా గత వైభవాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా పనిచేసే మంచి ఫలితాలను సాధించాలని వ్యూహరచనలు చేస్తున్నాయిపొత్తుల కోసం కసరత్తులమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్?ఎస్ సీపీఐ సిపిఎం పార్టీలు మధ్య పోటీ ఉండగా, కాంగ్రెస్ సిపిఐ కలిసి పోటీ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి, అదేవిధంగా బిఆర్?ఎస్ సీపీఎం పార్టీలు కలిసి పోటీ చేసే ఆలోచనలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి అదే దిశగా పావులు కదుపుతున్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులు సంకల్పంతో పనిచేస్తున్నారురాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి నియోజకవర్గంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటికే మంత్రి పలుమార్లు పర్యటించి ఇన్చార్జిలని నియమించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరిధిలో ఉన్న మధిర మున్సిపాలిటీలో అన్ని వార్డులతో సహా ఇన్చార్జిలను నియమించి వారితో చర్చించి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇకపోతే వైరా కల్లూరు సత్తుపల్లి మున్సిపాలిటీలలో మంచి పట్టు ఉన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎమ్మెల్యే రాగమయి సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు దయానంద్ తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు చర్చించి వ్యూహాలను తయారు చేస్తున్నారుమొత్తం మీద ముగ్గురు మంత్రులు కలిసి ఖమ్మం జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో అన్ని వార్డులతో సహా కైవసం చేసుకోవాలని మంచి పట్టుదలతో పని చేస్తున్నారు. మరోపక్క బిఆర్?ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి అజయ్ కుమార్ వైరా పై దృష్టి పెట్టి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. మధిరకు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, లింగాల కమల్ రాజు విస్తృతంగా పర్యటించి కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. ఎదులాపురం మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,కల్లూరు సత్తుపల్లి కి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లను ఇన్చార్జిలుగా నియమించి బిఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యవేక్షిస్తున్నారు. ఇలా ఖమ్మం జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో రచిస్తున్నారు.కొసమెరుపు ఏమిటంటే .ఖమ్మం అంటే తెలుగుదేశం కంచుకోట అని, కనుక తెలుగు తమ్ముళ్లు ఎవరికి మద్దతిస్తే వాళ్లే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనేది అందరూ భావిస్తున్నారు. ఇదే విషయాన్ని టిడిపి తమ్ముళ్లు పట్టు ఉన్నచోట పోటీ చేయాలని ఇప్పటికే పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్ళారు. ఇందుకు టీడీపీ నాయకులు దానికి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈసారి ఖమ్మం జిల్లాలో టిడిపి కూడా పోటీలో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# మండ మెలిగె..మేడారం వెలిగె!

మొదటి పేజీ తరువాయి

మండమెలిగే పండగ అంకురార్పణగా చెప్పారు. మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఈనెల 28 నుండి 31 వరకు జరుగుతుండగా, మేడారం జాతర ముందుగానే భక్తులు పెద్ద ఎత్తున ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి తరలి వస్తున్నారు. బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది.జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులుమేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు తెలంగాణ రాష్ట్రంలోని 54 ప్రదేశాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక ఎక్స్ప్రెస్ బస్సులను నడపనుంది. 4 వేల బస్సులను నడుపుతున్నట్లు, సుమారు 30 లక్షల మంది భక్తులు ఆర్టీసీ ద్వారా ప్రయాణం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50 ఎకరాల్లో ప్రత్యేక బస్టాండు ఏర్పాటు చేశామని, తిరుగు ప్రయాణానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా క్యూలైన్, వసతి సౌకర్యం కల్పించినట్లు చెప్పారురాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి మేడారం వెళ్లే ఆర్టీసీ ప్రత్యేక ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. ఇక ఆరు ప్రదేశాల నుండి సెమీ డీలక్స్, 14 ప్రదేశాల నుండి డీలక్స్, 11 ప్రదేశాల నుండి సుపర్ లగ్జరీ, 8 ప్రదేశాల నుండి రాజధాని, 6 ప్రదేశాల నుండి గరుడ సర్వీసులను నడపనున్నట్లు తెలిపారు. నిబంధ నల మేరకు ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు చార్జి వసూలు చేయనున్నారు.వాట్సాప్ ద్వారా మేడారం విశేషాలుమేడారం జాతర విశేషాలను, సేవలను భక్తులకు మరింత అందుబాటులోకి తేవడానికి ఈసారి ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 76589 12300 నెంబర్ కు 'ఎఱ' అని మెసేజ్ పంపితే మేడారం జాతర ఉత్సవ విశేషాలు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ అప్డేట్స్, పార్కింగ్, వైద్య కేంద్రాలు, స్నాన ఘట్టాలు, ఇతర వివరాలు సెల్ ఫోన్లో చూసుకోవచ్చు.

# గణతంత్ర వేడుకలే లక్ష్యం.26-26 ఉగ్రదాడులు?

మొదటి పేజీ తరువాయి


హెచ్చరించాయి. పాక్? నిఘా సంస్థ సఐ జైషే ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఢిల్లీ సహా దేశంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 26న పెద్దఎత్తున దాడులకు పాల్పడేందుకు '26–26' అనే కోడ్? నేమ్?ను పెట్టుకున్నట్లు తెలిపాయి. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు దిగవచ్చని తెలిపాయి. నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు సరిహద్దులు సహా జమ్మూకశ్మీర్?, ఢిల్లీ, పంజాబ్? వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు వాంటెడ్? నోటీసులు జారీ చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజల్ని కోరారు. సోషల్? మీడియాలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితులు సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ.. జమ్మూకశ్మీర్?, పంజాబ్?, ఢిల్లీ, హరియాణాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు ఈ నెల 26న పేలుళ్లతో విధ్వంసం సృష్టించడానికి ఉగ్రవాదులు కుట్ర పన్నారన్న సమాచారంతో కేంద్ర నిఘా బృందాలు ఇప్పటి కే రాష్ట్రాలను అప్రమత్తం చేశాయి. పాక్? ప్రేరేపిత ఉగ్రవాద ముఠాలు దేశవ్యాప్తంగా ఉన్న తమ స్లీపర్? సెల్స్?ను క్రియాశీలం చేస్తున్నాయని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. బెంగళూరు, మైసూరు, హైదరాబాద్?, తిరుపతి, కొచ్చి, చెన్నై లాంటి నగరాలనూ లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని భావిస్తున్నాయి. స్లీపర్? సెల్స్? ఈ సారి భారీ స్థాయిలో ఆత్మాహుతి దాడులకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నాయి. ఇక హైదరాబాద్?తో పాటు ఆదిలాబాద్?, కరీంనగర్?, వరంగల్? జిల్లాల్లో ఉగ్రవాదుల కదలికలు బయటపడిన నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా హై అలర్ట్?ను ప్రకటించారు. విమానాశ్రయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రజలు అత్యధికంగా సంచరించే మార్కెట్లు, మాల్స్?ను ఉగ్రవాదులు టార్గెట్? చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉగ్రవాద లింకులున్న అనుమానితులపై నిఘా పెట్టారు.

## తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ .జెండా ఎగరాలి.

**ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ బిఆరచవతీతీచస్ లో చేరిక.**

**నగరం లో భారీ ర్యాలీ కదం తొక్కిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు.**

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



తొర్రూరు జనవరి 22 తరంగాలు....

తొర్రూరు మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా బిఆరచవతీతీచస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో 16 వార్డులను గెలుచుకునే విధంగా పావులను కలుపుతోంది. తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ను బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించి మున్సిపల్ ఎన్నికలలో నాయకులు కార్యకర్తల తోపాటు పార్టీ కోసం శ్రమించి పార్టీ కౌన్సిలర్ను మున్సిపల్ చైర్మన్గా ఎన్నుకునే విధంగా చూడాలని మచ్చ సురేష్ తో పాటు పార్టీ నాయకులను మాజీ మంత్రి దయాకర్ రావు కోరారు. వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన మచ్చ సురేష్ చేరిక కోసం పట్టణ కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున సభకు హాజరయ్యారు. రెండో వార్డ్ నుండి ఎనగందుల. సంతోష్ పాటు వందమంది కార్యకర్తలు బిఆరచవతీతీచస్ పార్టీలో చేరారు. మచ్చ సురేష్ గతంలో రెండు పర్యాయాలు చాంబర్ ఆఫ్ అధ్యక్షునిగా వ్యాపార వర్గాల, పట్టణ ప్రజల అందరితో పరిచయం ఉన్న వ్యక్తిగా అతనికి కి ఉన్న మంచి వ్యక్తిత్వం వలన భారత రాష్ట్ర సమితికి కలిసొచ్చే విధంగా మున్సిపల్ ఎన్నికలలో ఎలాగైనా ఇదివరకు ఉన్న నాయకుల తోపాటు కొత్తగా వచ్చిన నాయకులతో సముష్టిగా సమన్వ యంతో పనిచేసి ఎన్నుకోవాలని తద్వారా తొరూర్ మున్సిపా లిటీని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకులను కార్యకర్తలను కోరినారు. ఈ చేరికలతో భారత రాష్ట్ర సమితికి కొత్త ఊపు వచ్చినట్లు అయింది. పార్టీ ఆఫీస్ నుండి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి. సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, టిఆరచవతీతీచస్ పార్టీ యువ నాయకులు చాకిలీల మణిరాజ్, మండల పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు పాలకుర్తి నియోజకవర్గం లోని మండలాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్న ఈ సమా వేశంలో వక్తలు మాట్లాడుతూ గతంలో తొర్రూర్ మున్సిపల్ పరిధిలో టిఆరచవతీతీచస్ జండా ఎలా ఎగిరిందో ఈసారి అలాగే ఎగరాలని అందరూ సమిష్టి కృషితో పనిచేసి భారత రాష్ట్ర సమితి 16 మంది కౌన్సిలర్ల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని దయాకర్ రావు కోరారు.

## విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞ కలిగి ఉండాలి



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 21, తరంగాలు:

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్ధన్నపేట లో స్ఫూర్తి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల హెడ్మాస్టర్ కాయిత శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఇంచార్జ్ ఆఫీసర్ వర్ధన్నపేట తహసీల్దార్ విజయసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కలలు , సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అన్ని రంగాల్లోనూ ప్రతిభ పాటవాలు పెంచుకోవాలని సూచించారు. తోటి విద్యార్థులతో సహోదర భావం పెంచుకొని,ఎవరి జీవితాన్ని వారు అందమైన పుస్తకం వలె తీర్చి దిద్దుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమని ఈ దశలో నేర్చుకున్న వినయ విధేయతలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్సీసీ ఆఫీసర్ నిమ్మ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుసుమ కుమార స్వామి,లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సమస్య పరిష్కారం కోసం ఎమ్మార్వో క్షేత్రస్థాయి పరిశీలన

పర్వతగిరి,జనవరి 22,(తరంగాలు)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తూరకల సోమారం గ్రామపంచాయతీ పరిధిలో రబ్బానీబేగం యాకుబ్ పాషా మరియు ఆరిఫ్ పాషా లకు మరియు లావుడ్య సరస్వతి సాంబయ్య లకు సంబంధించిన భూమి వివాదం ఎమ్మార్వో వెంకటస్వామికి ఇరువైపులా ఫిర్యాదులు అందగా పోలాలు నాట్లు వేసే సమయం కావడంతో వారీ ఇరువైపులా పంచాయతీ పరిష్కారం కోసం బుధవారం రోజు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కిలో మీటరు మేర పోలం మడులపై నడిచి ఇరువురి పంచాయతీ పరిష్కారం కోసం చొరవ చూపించిన ఎమ్మార్వో వెంకటస్వామికి స్థానిక రైతులు అభినందనలు తెలిపారు. ఫిర్యాదుదారుల పోలాలను సర్వే నిర్వహించడానికి సంబంధిత అధికారులకు ఎమ్మార్వో తగు సలహాలు సూచనలు చేశారు. త్వరలో 100% ఈ రైతుల సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మార్వో వెంకటస్వామి వారికి హామీ ఇచ్చారు.

# వివేకా హత్యకేసులో తదుపరి దర్యాప్తు అవసరమా.. కాదా?

దిల్లీ:మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించాలా.. అక్కర్లేదా అన్నది సీబీఐ స్పష్టంగా చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో సీబీఐ ఎప్పుడూ అస్పష్టంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించింది. ఇప్పటికైనా స్పష్టంగా ఏం కావాలో చెబితే దాని ప్రకారం తాము ముందుకెళ్తామని స్పష్టం చేసింది. ఏ విషయం రెండువారాల్లో చెప్పాలని జస్టిస్? ఎంఎం సుందరేష్, జస్టిస్? ఎన్?కే సింగ్?లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేసింది. తన తండ్రి వివేకానందరెడ్డి హత్యకేసులో విస్తృత కుట్రకోణం వెలికితీసే వరకూ దర్యాప్తు జరిపేలా సీబీఐని ఆదేశించాలని కోరినా సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం కేవలం కిరణ్?యాదవ్, అర్జున్?రెడ్డి అనే ఇద్దరి పాత్రపైనే దర్యాప్తునకు అనుమతిస్తూ డిసెంబర్? 10న వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ సునీతా నర్రెడ్డి దాఖలుచేసిన వ్యాజ్యకాలీన దరఖాస్తుపై విచారణ సందర్భంగా ధర్మాసనం సీబీఐకి ఈ ఆదేశాలిచ్చింది. కాల్? రికార్డులతో ప్రయోజనం లేదని కోర్టెలా చెబుతుందివిచారణ ప్రారంభమైన వెంటనే సునీతా నర్రెడ్డి తరఫున సీనియర్? న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు ప్రారంభించారు. "మేం అడగని అంశాలను సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరించింది. రూ.4కోట్ల మనీట్రయల్?పై దర్యాప్తు అసంపూర్తిగా జరిగింది. దానిపై లోతుగా పరిశీలించాలి. సీబీఐ కూడా అదే చెప్పింది. నిందితుల కాల్? రికార్డులను సేకరించడం వల్ల తదుపరి ప్రయోజనం ఏమీ నెరవేరదని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. ఈ అంశాన్ని కోర్టు ఎలా నిర్ధారిస్తుంది? హతుడి కుమార్తె తదుపరి దర్యాప్తు కోరుతున్నారు. కోర్టు ఉత్తర్వుల అమలుకు అభ్యంతరం లేదని సీబీఐ చెప్పింది" అని పేర్కొన్నారు. ట్రయల్? కోర్టు మాత్రం ఈ విషయాల్లో తదుపరి దర్యాప్తు అక్కర్లేదని ముందే ఒక నిర్ణయానికి వచ్చిందన్నారు. హత్య గురించి బాహ్య ప్రపంచానికి తెలియకముందే జగన్?కు తెలిసినందున ఆయన పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. అప్పుడు జస్టిస్? సుందరేష్? జోక్యం చేసుకుంటూ "మా నుంచి మీకేం కావాలి? ఇక్కడే మినీ ట్రయల్? నిర్వహించాలనుకుంటే అన్ని విషయాలనూ పరిగణనలోకి తీసుకొని మీరు మళ్లీ హైకోర్టుకు వెళ్లాలని చెబుతాం. దాంతో విషయం తేలడానికి మరో పదేళ్లు పడుతుంది. మీరు ప్రాక్టికల్?గా చూడండి. ఇందులో ఏ అంశాలపై దర్యాప్తు చేస్తారో సీబీఐని అడుగుతాం. వాళ్లేం చెబుతారో అంతవరకే మేం పరిగణనలోకి తీసుకుంటాం" అని పేర్కొన్నారు. అందుకు సిద్ధార్థలూథ్రా అంగీకరించారుఇంకేమీ చేయలేమంటే ఇంతటితో ముగిస్తాంఅనంతరం జస్టిస్? సుందరేష్? సీబీఐ తరఫు న్యాయవాది అభిప్రాయాన్ని కోరారు. "సీబీఐ చెప్పేదాని ప్రకారం ముందుకెళ్తామని మేం ఇదివరకే చెప్పాం. మీరేం కావాలనుకుంటున్నారో స్పష్టంగా చెప్పండి. ట్రయల్?కోర్టు ఇచ్చిన తీర్పుతో మీరు సంతృప్తిగా ఉన్నారా? మీకేం కావాలి? దాని ప్రకారం మేం విషయాన్ని పరిశీలిస్తాం. మీరెప్పుడూ అస్పష్టంగానే ఉన్నారు. ఇంకేమీ చేయలేమని మీరంటే కేసును ఇంతటితో ముగిస్తాం. ఈ వ్యవహారంలో ఎవరిని విచారించాలన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలి. మేం అంతవరకే ఉత్తర్వులు ఇస్తాం. మీరు తదుపరి దర్యాప్తు కావాలని చెబితే ప్రతివాదుల వాదనలను విన్న తర్వాత దానిపై ఉత్తర్వులు జారీచేస్తాం. ఎవరెవరిని విచారించాలి? కస్టోడియల్? విచారణ అవసరమా.. లేదా అనేదీ పరిశీలిస్తాం. మేం ఇరువర్గాల నుంచి వాస్తవాలు తెలుసుకోవాలనుకుంటున్నాం. అదే సమయంలో దర్యాప్తును అడ్డుకోవాలనుకోవట్లేదు. ఇది చాలా సున్నితమైన విషయం. అందువల్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇది తార్కిక ముగింపునకు చేరాలి. కక్షిదారులకు కనీసం కచ్చితమైన న్యాయప్రక్రియ అనుసరించారన్న సంతృప్తి అయినా కలగాలి. అందుకే తదుపరి దర్యాప్తు అవసరం ఉందా.. లేదా? ఒకవేళ ఉంటే ఎంతవరకు? తదుపరి దర్యాప్తు అవసరం ఉంటే నిందితుల బెయిల్, ముందస్తు బెయిల్? దరఖాస్తులను సవాలు చేస్తూ దాఖలైన కేసుల పరిస్థితి ఏమిటన్నంత వరకు మేం పరిగణనలోకి తీసుకుంటాం. మేం సమతౌల్యం పాటించే క్రమంలో జారీచేసే ఉత్తర్వులు మీకు (కక్షిదారులకు) అనుకూలంగానో, వ్యతిరేకంగానో ఉండొచ్చు. ట్రయల్? కోర్టు తీర్పుతో ఎవరు విభేదించినా అప్పీల్? దాఖలు చేయాల్సిన అవసరం లేదని మేం ఇదివరకే చెప్పాం. అలా వెళ్తే మరో పదేళ్లు పడుతుంది. ఇప్పుడు మీ అందరి వాదనలూ పరిగణనలోకి తీసుకుంటాం. అయితే ప్రధానంగా సీబీఐ ఏం కావాలనుకుంటోందన్న దాన్ని బట్టే ముందుకెళ్తాం. దర్యాప్తు చేసేది ఆ సంస్థే కాబట్టి ప్రస్తుత దశలో దాన్ని అనుమానించడానికి ఏమీ లేదు. మీరు మీ వాదనలు వినిపించినా... మేం సీబీఐ అభిప్రాయం ఏంటన్నది స్పష్టంగా తెలుసుకోవాలి. దాని ఆధారంగా మీ వాదనలను విని ఉత్తర్వులు జారీ చేస్తాం" అని పేర్కొన్నారు.అందుకు సీబీఐ న్యాయవాది స్పందిస్తూ.. అధికారులనుఅందుకు అంగీకరించారు. తర్వాత జస్టిస్? ఎన్?కే సింగ్? జోక్యంచేసుకుంటూ "ఈ కేసులో మీరు దర్యాప్తు చేస్తున్నారు కాబట్టి దానిగురించి స్పష్టత ఉండాలి. తదుపరి దర్యాప్తు అవసరమా.. కాదా అన్నది మీకు తెలియాలి. మీరు సంతృప్తి చెందితే మేం చేయడానికి ఏమీ ఉండదు. అందువల్ల ఏ విషయం స్పష్టంగా చెప్పండి" అని సీబీఐ న్యాయవాదికి సూచించారు. తర్వాత శివశంకర్?రెడ్డి తరఫు న్యాయవాది నాగముత్తు వాదనలు కొనసాగిస్తూ "సీబీఐ కోర్టు ఉత్తర్వుల్లోని పేరా 93లో తదుపరి దర్యాప్తు కోరుతూ వారు దాఖలుచేసిన పిటిషన్?ను పాక్షికంగా అనుమతించినట్లు ఉంది. హత్య జరిగిన 15.3.2019 రాత్రి ఏ2 సోదరుడు కిరణ్?యాదవ్, అర్జున్?రెడ్డి మధ్య సంభాషణలు జరిగినందున ఇందులో వారి పాత్ర ఉంటే అంతవరకు సీబీఐ దర్యాప్తు జరపొచ్చని సీబీఐ కోర్టు చెప్పింది" అని పేర్కొన్నారు. ఈ లోపాల గురించే పిటిషనర్? సునీతారెడ్డి చెప్పారని, అంతవరకు కోర్టు అంగీకరించి అంతవరకూ దర్యాప్తునకు ఆదేశించిన తర్వాత వారికి ఇంకేం కావాలని ప్రశ్నించారు. అందుకు జస్టిస్? సుందరేష్? స్పందిస్తూ "మేం ఎలాంటి అభిప్రాయాలూ వ్యక్తం చేయకుండా ఈ కేసును వినాలనుకుంటున్నాం. ప్రస్తుతం ఉన్న అపోహలన్నీ తొలగించి కనీసం ట్రయల్? నడిచేలా చేయాలి. అందుకే సీబీఐ నుంచి స్పష్టమైన ప్రకటన కోరుతున్నాం. ఇది అంత సులభమైన అంశమైతే ఎప్పుడో డిస్మిస్? చేసేవాళ్లం. మేం అన్ని కోణాలనూ పరిశీలించి సమతౌల్యం పాటించాలనుకుంటున్నాం. లేదంటే ఏదో ఒక నిర్ణయం తీసుకునేవాళ్లం. అప్పుడు మీ వాదనలు వినాల్సిన అవసరం ఉండేది కాదు" అంటూ విచారణ ముగించారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేశారు.

# శరవేగంగా ప్రాజెక్ట్‌ల నిర్మాణాలు పూర్తి చేయాలి

హైదరాబాద్, : రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టుల నిర్మా ణంతోపాటు పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు శరవేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పురోగతిపై తరచుగా సమీక్షించుకుని పనుల వేగవంతానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఎస్?ఎల్?బీసీ టన్నెల్ పనులను కొనసాగించడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటిం చారప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో టన్నెల్?లో చిక్కుకున్న టన్నెల్ బోరింగ్ మెషీన్ శకలాలను పూర్తిగా తొలగించామని, ప్రస్తుతం టన్నెల్?లో రైలు ట్రాక్ సహాయం తో మరమ్మతులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టుల పనుల్లో నిబంధనలు పాటిస్తూనే నాణ్యతాప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అధికారులకు ఉపదేశించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై బుధవారం సచివాలయంలో నీటిపారుదల అధికారులతో ఆయ న సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి పారుదల శాఖ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా, సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్?లతో పాటు ఈఎన్సీలు, చీఫ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్? కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి సరిపడా నిధుల కేటాయింపునకు సీఎం అంగీకరించారని, యుద్ధప్రాతి పదికన పూర్తికి అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. నిర్మాణాల విష యంలో అధికారులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, ఎక్కడైనా అలసత్వం ప్రదర్శిస్తే ప్రభుత్వం ఏ మాత్రం ఉపేక్షించబోదని హెచ్చరించారు. తుమ్మిడిహట్టి వద్ద రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు నిర్మిం చ తలపెట్టిన బ్యారేజ్?కు సంబంధించిన యన్నారుబ్యారేజ్ ప్రాంతంలో అవసరమై న 73 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో టోపోగ్రాఫికల్ సర్వే పూర్తయిందని, దానితో పాటు 85 కిలోమీటర్ల కాల్వ సర్వేను కుడా పూర్తి చేశామన్నారు. అదనంగా వార్ధ, వైన్ గంగా నదులకు ఇరువైపులా క్రాస్-సెక్షన్ లెవల్స్ సర్వే పూర్తి అయినందున డీపీఆర్?లకు తుదిరూపం ఇచ్చేందుకు కసరత్తు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ డిజైన్లు నెలలో పూర్తి చేయాలికాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన బ్యారేజ్?లకు సంబంధించిన పూణేకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్?లపై సైట్ తనిఖీ నివేదికతో పాటు పనులకు సంబంధించిన ప్రణాళికాలు సమర్పించిందని వివరించారు. బుధవారం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ముగ్గురు సభ్యులతో కూడిన బృందం అధ్యయనం ప్రారంభించగా మరో ఇద్దరు సభ్యులు బోర్ హోల్ ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్?ల వద్ద పరిశీలన పనులు ఈ నెల 22న ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ మూడు బ్యారేజ్?ల పునరుద్ధరణ డిజైన్లు నెల వ్యవధిలో రూపొందించాలని అధికారులకు చెప్పారు. అదేవిధంగా నీటిపా రుదల ప్రాజెక్టుల నిర్మాణా నికి పర్యావరణ అనుమతులు పొందేందుకు ఒత్తిడిని పెంచాలన్నారు. పర్యావరణ అనుమతులకు అను మతిస్తూ సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన ఆదేశాలను ఆయన ఉటంకించారు.

## బ్రాండ్ ఉంటేనే పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి

తీసుకుంటున్నామన్నారు. పెట్టుబడులతోనే విస్తృత అభివృద్ధి సాధ్యమవుతుందని, దానివల్ల పేదలకు సంక్షేమ కార్యక్రమాలు కూడా అందించవచ్చునని చెప్పారు. ఈ విషయంలో తనకు సింగపూర్ మాజీ అధ్యక్షుడు లిక్వాన్యూ, మలేషియా మాజీ అధ్యక్షుడు మహతీర్ లు స్ఫూర్తి అని చెప్పారు. తాను ఆశావాదినని, లక్ష్యాలను నిర్దేశించుకోవడం, అందుకు అనుగుణంగా పనిచేయడం అలవాటుగా మార్చు కున్నానన్నారు. యువతకు కూడా ఇదే విషయాన్ని చెబుతానన్నారు. 'మాది పరిశ్రమల ఫ్రెండ్లీ ప్రభుత్వం.' అని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి మారి, త్వరగా అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాలకు కూడ ఏస్క్రో ఖాతా విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. అనుమతులు ఇవ్వడం నుండి పరిశ్రమ ప్రారంభం వరకు రియల్ టైమ్లో పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ఐటి మంత్రి లోకేష్ చూపిస్తున్న చొరవతో గూగుల్ డేటా సెంటర్ను కూడా సాధించామన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమోనియాపై ప్రపంచం మొత్తం చర్చిస్తున్న సమయంలోనే తాము ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని, ఇప్పటికే కొన్ని దేశాలతో ఎగుమతిపై ఒప్పందాలు కూడా జరిగాయన్నారు. ఎప్పటికప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగుతున్నామని, అవే రాష్ట్రంలో యువతకు అవకాశాలు కల్పిస్తున్నాయని వ్యాఖ్యానించారుఅమరావతి ా భవిష్యత్ నగరంఅమరావతి రాజధాని నిర్మాణం ఒక అద్భుతమని, అద్భుత ప్రణాళికతో భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. సాంకేతిక, గ్రీన్-బ్లూ నగరంగా దీనిని నిర్మిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయ ని, అందుకే ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో గ్లోబల్ లీడర్స్ సెంటర్ ఏర్పాటుచేయాలన్నదే తన ఆలోచన అని చెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తోం దని చెప్పారవరుస భేటీలతో బిజీగాదావోస్ పర్యటనలో భాగంగా బుధవారం చంద్రబాబు వరుస భేటీలతో బిజీగా గడిపారు. తమారా లీజర్ సంస్థ సిఇఓ సృష్టి శిబులాల్ జరిగిన భేటీలో హటరీటల్ రంగం అభివృద్ధిపై చర్చించారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకుగాను పలు ప్రాజెక్టులకు పరిశ్రమల హటరీదా కూడా ఇచ్చామన్నారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలపైనా ఆయన శిబులాల్కు వివరించారు. పర్యాటకంద్వారా ఆర్థిక అభివృద్ధి కూడా సాధించవచ్చునన్నారు. ఇక్కడ ప్రాజెక్టులు ఏర్పాటుచేసేందుకు వస్తే రాష్ట్రం తరఫున పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా శిబులాల్ స్పందిస్తూ గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు ఏర్పాటుకు ఆశక్తి గా ఉన్నట్లు చెప్పారుకాలిబో ఏఐ అకాడమీకాలిబో ఏఐ అకాడమీ వ్యవస్థాపకులు రాజ్ వట్టికూటి, సిఇఓ స్కాట్ శాంఫెర్తో కూడా చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిలో ఇప్పటికే తమ సంస్థ తరఫైన యువతకు శిక్షణ ప్రారంభించినట్లు వారు చంద్రబాబుకు చెప్పారు. ఇతర విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో కూడా ఏఐలో శిక్షణ నిర్వహించాలని చంద్రబాబు కోరారు. విశాఖలోని ఐజి సెజ్లో సెంటర్ ఫర్ ఎక్సెలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారుఫిబ్రవరిలో మిట్టల్ స్టీల్ శంకుస్థావరాష్ట్రంలోని అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయనున్న మిట్టల్ స్టీల్ ప్లాంటును ఫిబ్రవరి 15వ తేది తరువాతశంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్తో ఆయన బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఏర్పాటు పురోగతిపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహకారంలో జావ్యం లేకుండా చూస్తామని హామీనిచ్చారు. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి కేంద్రం నుంచి కూడా అనుమతులను త్వరగా ఎ సాధించాలని మంత్రులు లోకేష్, టిజి భరత్లకు చంద్రబాబు సూచించారు.

## గ్రీన్‌లాండ్ స్వాధీనం తప్పదు

మొదటి పేజి తరువాయి

చెప్పారు. కానీ యూరప్? మాత్రం సరైన దిశలో నడవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్విట్జర్లాండ్? నగరమైన డావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్?) సమావేశాల్లో బుధవారం ట్రంప్? ప్రత్యేకంగా ప్రసంగించారు. ప్రధానంగా గ్రీన్?లాండ్?, యూరప్?ల గురించే ఆయన మాట్లాడారు. యూరప్? దేశాలు తమకు తామే నాశనం చేసుకుంటున్నాయని తీవ్రంగా వ్యాఖ్యానించారు. "అమెరికా అభివృద్ధి చెందితే యావత్? ప్రపంచమంతా అభివృద్ధి చెందుతుంది" మీరు మా అభివృద్ధిని అనుసరిస్తారు, ఏ వేళలోనైనా మమ్మల్ని అనుసరించాల్సిందేనని ట్రంప్? ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అమెరికాను మొత్తంగా ప్రపంచ దేశాల ఆర్థిక ఇంజనుగా అభివర్ణించారు. తన పాలనలో దేశ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పుకున్నారు. వెనిజులాపై దాడికి దిగి, ఆ దేశ అధ్యక్ష దంపతులను కిడ్నాప్? చేసి తీసుకెళ్ళిన తర్వాత గ్రీన్?లాండ్?ను స్వాధీనం చేసుకుంటామంటూ ట్రంప్? చేసిన వ్యాఖ్యలు యూరప్?వ్యాప్తంగా తీవ్ర ప్రకంపనలు సృష్టించాయి. డెన్మార్క్? సహా పలు దేశాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే యూరప్? వ్యవహార శైలిపై ట్రంప్? నిరసన వ్యక్తం చేస్తున్నారు. వ్యూహాత్మక భద్రత కోసం గ్రీన్?లాండ్? అమెరికాకు అవసరమని అన్నారు. అయితే గ్రీన్?లాండ్?ను స్వాధీనం చేసుకోవడానికి బల ప్రయోగాన్ని చేయబోమని కూడా స్పష్టం చేశారు. గ్రీన్?లాండ్?ను అమెరికా మాత్రమే రక్షించగలదన్నారు. ఈ అంశంపై తక్షణమే చర్చలు జరగాలన్నారు. గ్రీన్?లాండ్?ను అమెరికా స్వాధీనం చేసుకోవడం నాటోకు ముప్పు కాబోదని కూడా అన్నారు.దాదాపు 70 నిముషాల పాటు ట్రంప్? ప్రసంగించారు. అందులో 50నిముషాల పాటు అంతర్జాతీయ అంశాలపై మాట్లాడిన ట్రంప్? ప్రధానంగా యూరోపియన్? దేశాల వ్యవహార శైలిని తూర్పారబడుతునే మాట్లాడారు. యూరప్? దేశాలకు పెద్ద ఎత్తున జరిగే వలసలపై అక్కడ ఎలాంటి నియంత్రణ లేకుండా పోయిందన్నారు. తర్వాత సమయం అమెరికాకు సంబంధించిన సమస్యలపై మాట్లాడారు. అమెరికా లేకపోతే ఈ భూమ్మీద కొన్ని దేశాలు బతకలేవంటూ విపరీతపు వ్యాఖ్యలు కూడా చేశారు. కేవలం అమెరికా కారణంగానే కెనడా బతుకుతోందని అన్నారు. అనేక ఉచితాలను కూడా పొందుతోందన్నారు. అందుకు ఆ దేశం ఎప్పటికీ కృతజ్ఞతతోనే వుండాలన్నారు. కానీ డావోస్‌లో కెనడా ప్రధాని చేసిన ప్రసంగం

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి సతీమణి







వరంగల్ ప్రతినిధి, జనవరి 21,తరంగాలు : వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సతీమణికి ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆలయ ఈ.ఓ రామల సునీత, శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు, వేద పండితులు, వేదవిద్యార్థులు వేదస్వస్తి మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# జిల్లా లోని అన్ని మున్సిపాలిటీల ను కైవసం చేసుకోవాలి

**నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 21 తరంగాలు : బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాల యం లో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలోని మున్సిపాలిటీ ఎన్నికల కొరకు తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ ని ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జిగా పార్టీ అధిష్టానం నియమించారని,అదే విధంగా బుధవారం జరిగిన టి పి సి సి జూమ్ మీటింగ్ లో టి పి సి సి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లా డుతూ మున్సిపల్ ఎన్నికల కొరకు ఇంచార్జి లను నియమించామని అట్టి కమిటీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కన్వీనర్ గా ఉంటారని తెలిపారని,జిల్లా లోని మున్సిపల్ పరిధిలోని నాయకులు, కార్య కర్తలు,అభిమానులు నియజకవర్గ శాసనసభ సభ్యుల సహకారంతో వారి సూచన మేరకు సమావేశమై తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా అందరు కలిసి కట్టుగా ఉండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో విజయకేతనం ఎగురవేయాలని కోరారు.

# బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ బీఆర్ఎస్‌లో చేరిక

**బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్ బి ఆర్ఎస్ పార్టీలో చేరిక**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి.21, తరంగాలు:బుధవారం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమక్షంలో బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్ బీఆర్?ఎస్ పార్టీలో చేరారు. కేసముద్రంలోని బీఆర్?ఎస్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పార్టీ ఖండువా కప్పుకొని అధికారికంగా బీఆర్?ఎస్?లో చేరారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు బోడ నిఖిల్ యాదవ్, నూకల హరీష్ యాదవ్, ఐరండ్ల గణేష్ యాదవ్, దూదిమెట్ల మల్లికార్జున్?లు కూడా బీఆర్?ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు హరీష్ నాయక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు వీరు నాయక్, నరసింగం వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల సుధాకర్, వంగాల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి ఎన్నెన్నో సవాళ్లు

**దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలు**
**పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో సెమినార్**
**ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 21 తరంగాలు : భారత రాజ్యాంగం కులతత్వం, మతతత్వం, కార్పొరేట్ రాజకీయాల పెత్తనం, అవినీతి, లౌకికతత్వం లోపించటం, అణగారిన వర్గాల సమస్యలు, ప్రాథమిక హక్కుల అమలులో అడ్డంకులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ఇవి దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఎసచవతీతీచఫచవతీతీచ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి మీటింగ్ హాల్ లో బోడపట్ల రవీందర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ' భారత రాజ్యాంగం– ఎదురవుతున్న సవాళ్లు'పై సెమినార్ లో కాశీం విశ్లేషించారు. భారత రాజ్యాంగానికి జీవధాతువులైన ప్రాథమిక హక్కులు– ప్రజాస్వామ్యం సందిగ్ధంలో పడినవి అన్నారు. అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, లింగ, ప్రాంతం, భాష అసమానతలు లేని రాజ్యాంగాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రాథమిక హక్కులు అమలైన చోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని నెహ్రూ అన్న మాటలకు భిన్నమైన పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. దేశ ప్రజలకు విశ్రాంతితో జీవించే స్థితి కూడా లోపించింది అన్నారు. వర్గ అసమానతలు తగ్గించాలని రాజ్యాంగం చెబుతున్నా... నానాటికీ అవి పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ విధానమంటే ఓ మనిషికి ఓటు హక్కు ఉండటం, ప్రజాస్వామ్యానికి ఓటు అనేది విలువైనదై ఉండాలని చెప్పారు. ప్రతిపక్షాలు బలీయమైన శక్తిగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వ రూపం, సామాజిక వ్యవస్థ రూపమని పేర్కొన్నారు. అటువంటి ప్రజాస్వామ్యంలో నియంతృత్తో చట్టాలు రూపొందించకూడదని రాజ్యాంగం చెబుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజా చైతన్యం పరిఢవిల్లటమని అర్థం అన్నారు. కారల్ మార్క్స్ చెప్పినట్లు వర్గ రహిత సమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని విప్లవకరంగా మార్చాల్సిన బాధ్యత కమ్యూనిస్టులదేనని సూచించారు. నిస్వార్థ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని... నిర్బంధాలు దాడులు హత్యలు ఉన్నా కమ్యూనిస్టు సిద్ధాంతానికి చావు లేదని, అదే పెట్టుబడిదారులు, దోపిడీదారుల భయం అని పేర్కొన్నారు. చలనంలో ఉండే మెదడు సమాజం ప్రగతిదాయకంగా మారాలని ఆశిస్తుందని మార్క్స్ అన్న మాటలను గుర్తు చేశారు. లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కుల, మత తత్వాలుకులతత్వం,మతతత్వం: రాజ్యాంగం లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో కుల, మత విభజనలను పెంచుతున్నాయని తెలిపారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్?ల నియంత్రణలో రాజకీయాలు ఉండటం, వారి వ్యాపార ప్రయోజనాల కోసం రాజ్యాంగ లక్ష్యాలను పక్కన పెట్టడం ఒక పెద్ద సమస్యగా సూచించారు. అవినీతి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తూ, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు సరిగా అమలు కావడం లేదన్నారు. సామాజిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమర్పించే సమయంలో ఉటంకించిన వ్యాఖ్యలు నేటికీ వాస్తవ రూపాలుగానే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ సూత్రాలను కార్పొరేట్ శక్తులు ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.రాజ్యాంగానికి స్వతంత్రత లోపంఎన్నికల ప్రక్రియ, పాలనలో అవినీతి పెరుగుతుందని అన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల స్వతంత్రత లోపిస్తోందన్నారు. పార్లమెంటరీ హక్కులు హరించి వేయబడుతున్నాయని తెలిపారు. మన విద్యలో శాస్త్రీయత లోపిస్తోందన్నారు. రాజ్యాంగపు ప్రాథమిక స్ఫూర్తిని దెబ్బతీసే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. రాజ్యాంగం ఆశయాలను కాపాడటం, ప్రజల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అవసరమని అన్నారు. ఈ సెమినార్ సందర్భంగా ఎసచవతీతీచఫచవతీతీచ పూర్వ విద్యార్థుల వేదిక కోఆర్డినేషన్ కమిటీ ప్రొఫెసర్ కాశీంకు పుస్తక బహూకరణ చేసింది. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచఫచవతీతీచ పూర్వ విద్యార్థుల వేదిక నాయకులు ఎం. సుబ్బారావు, నరేందర్, బాలాజీ సింగ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



# కాట్రపల్లి స్కూల్‌లో రూ.3 లక్షల విలువైన సైకిళ్లు, డ్యూయల్ డెస్క్ బెంచీల విరాళం





కేసముద్రం మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 21, తరంగాలు :బుధవారం కేసముద్రం మండలంలో కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం మిడ్ వెస్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు రూ.3 లక్షల విలువైన 32 సైకిళ్లు మరియు 20 డ్యూయల్ డెస్క్ బెంచీలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మిడ్ వెస్ట్ లిమిటెడ్ తరఫున జీఎం మూల వినయేందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, హెచ్ఆర్ రామకృష్ణ, విజయ పాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల చదువుకు ఈ విరాళాలు ఎంతో ఉపయోగప డతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి

**ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు చేయాలి**



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.21, తరంగాలు:జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న కూరగాయల సాగు విస్తీర్ణం. రోజు తినే టమాట, పచ్చి మిరప, ఉల్లి, వంగ, బెండ, బీర, కాకర, దోస, ఆకుకూరలు, అపుడప్పుడు తినే చిక్కుడు, గోరు చిక్కుడు, దొండ, చిలగడదుంప (మొరం గడ్డ), బంగాళా దుంప, చేమ గడ్డ, కంద, మునగ అరుదుగా తినే పొట్ల, బీట్ రూట్, క్యారెట్, క్యాబేజ్, కాలీఫ్లవర్, ముల్లంగి.బుధవారం గూడురు మండలంలోని పలు గ్రామాలలోని కూరగాయల పంటలను, కూరగాయ పందిరిలను జిల్లా ఉద్యాన ఉ పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి రైతులతో కూరగాయల సాగులో నూతన, ఆధునిక పద్ధతులు పాటించుట, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలన్నారు. సాగు–షేడ్ నెట్ లలో, ట్రెల్లిస్, ఎగబాకించే పద్ధతి, పందిరి సాగు మొదలైన నూతన ఆధునిక పద్ధతులు. రైతులు నిత్యం ఆదాయం ఇచ్చే కూరగాయల పంటల సాగు వైపు మరలాలి. జిల్లాలో 5 వేల ఎకరాల పై చిలుకులో కూరగాయల సాగు చేస్తున్నారు. రైతులు కూరగాయల సాగుకు పలు రాయితీలు ఎకరానికి రూ.2100/– అంతర పంటల సాగుకు, ఎకరానికి రూ.10,000/– కూరగాయల నారు మొక్కలను సరఫరా రాయితీ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు.ఈ సందర్శనలో ఉద్యాన అధికారులు ఆర్. శాంతి ప్రియ, ఎ. జే. శాంతి ప్రియదర్శిని, రైతులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వ ర్యంలో మెడికల్ క్యాంప్



జఫర్ గడ్ ప్రతినిధి, జనవరి 21,(తరంగాలు): లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనైనది ఇట్టి కార్యక్రమం స్టేషన్ ఘన్పూర్ లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ మధుసూదన్ మనమడి అచంత్య అచంత్య పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ట్రెజరర్ కోతి అశోక్ బిడ్డ తేజస్వి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జఫర్గడ్ సర్పంచ్ కుల మోహన్ రావు ఆధ్వర్యంలో చేయనైనది ఇట్టి కార్యక్రమం లయన్స్ క్లబ్ జఫర్గడ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్ మాట్లాడుతూ కంటి పరీక్షలు, డయాబెటిక్ పరీక్షలు జనరల్ చెకప్ లో చేస్తూ గ్రామ ప్రజలకు మందుల పంపిణీ కార్యక్రమం చేయడానికి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా జీవించాలని వారు కొనియాడారు కంటిచూపు పరీక్షలు అనుమకొండ శరత్ హాస్పిటల్ వారు నిర్వహించగా డయాబెటిస్ పరీక్షలు డాక్టర్ కరుణాకర్ రెడ్డి లైన్స్ క్లబ్ గైడింగ్ లైన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జఫర్గడ్ సెక్రెటరీ యుగంధర్ లయన్స్ క్లబ్ సభ్యులు శ్రావణ్ కుమార్ శివప్రసాద్ వెంకటేశ్వర్లు, రోడ్డ రాజు, మాద శ్రీధర్, గురురాజు ,సోమేశ్వర్, వినయ్, రాజు, సంతోష్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### జేఈఈ పరీక్షా కేంద్రాన్ని
## సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ రవి



హనుమకొండ ప్రతినిధి, జనవరి 21,తరంగాలు: హనుమకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలోని అయాన్ డిజిటల్ జోన్ పరీక్షా కేంద్రంలో జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి బుధవారం సందర్శించారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జేఈఈ మెయిన్స్ 2026 పరీక్ష మొదటి రోజు కావడంతో పరీక్షా కేంద్రానికి ఎంత మంది అభ్యర్థులకు గాను ఎంతమంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు హాజరయ్యారని, ఏర్పాట్లను గురించి పరీక్షా కేంద్రం నిర్వాహకులను, అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఉన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు




నర్సింహులపేట, జనవరి 21 తరంగాలు మండలం కేంద్రంలో చౌరస్తా సమీపంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. మార్కండేయ చిత్రపటానికి పద్మశాలి సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కండేయ స్వామి ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కొండబత్తిని జగదీశ్వర్, బత్తుల రమేష్,, సోమయ్య శ్రీను, మేకల యాకన్నా, కూరపాటి శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 21, తరంగాలు : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నాణ్యమైన ప్రమాణాలతో, శాస్త్రీయ పద్ధతిలో జరగాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరమణ ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ ఇండ్లు నిర్మించుకోలేని వారి లిస్ట్ ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ స్వయంగా నిర్మించుకోలేని పేద లబ్ధిదారులను గుర్తించి, కాంట్రాక్టర్ల ద్వారా ఇళ్లు నిర్మించి అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పునాది నుండి ఇంటి నిర్మాణంలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవివరంగా వివరించారు. తక్కువ స్థలంలో కూడా గాలి, వెలుతురు సమృద్ధిగా వచ్చేలా ఉత్తమ గృహ నమూనాలను ప్రదర్శించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు .ప్రభుత్వం అందిస్తున్న నిధులను దుర్వినియోగం చేయకుండా, దశలవారీగా పనులు పూర్తి చేస్తూ ప్రతి పేద కుటుంబానికి పటిష్టమైన, దీర్ఘకాలిక సొంతింటిని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. నాణ్యమైన సామగ్రితో ఇళ్ల నిర్మాణం చేపట్టి భవిష్యత్ తరాలకు భద్రమైన నివాసాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, సర్పంచులు చిట్టూరి రాజు, సింధం లలిత లక్ష్మీనారాయణ, పటాన్, దుబ్బ అంజయ్య, బత్తిని దశరథం, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## దినచర్యలో వ్యాయామం భాగం కావాలి
### వ్యాయామం తో మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది
### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 21,తరంగాలు : ప్రజలు వ్యాయామాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని, వ్యాయామం తో శారీరకదృడత్వంతో పాటు మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్?కు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రజలు ముఖ్యంగా యువత శారీరక దృఢ త్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరి అని అన్నారు. సామాన్య ప్రజలకు కూడా వ్యాయామ సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఓపెన్ జిమ్?లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవన శైలిని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, పట్టణ, మండల అధ్యక్షులు మైస సురేష్, ఎద్దు సత్యనారాయణ, మునిసిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి,సర్పంచ్ లు చీటూరి రాజు,బత్తిని దశరథం, సింధం లలిత లక్ష్మీనారాయణ,పఠాన్, దుబ్బ అంజయ్య, మండల అధ్యక్షురాలు మరపట్ల అరుణ సాయి, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పురపాలక అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని.**
**మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై**
**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్.**





మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 21, తరంగాలు:పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్., రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం



బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం,మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి,డి.పి.ఓ హరిప్రసాద్, డీఈవో రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు, కేసముద్రం, డోర్నకల్, మరిపెడ మునిసిపల్ కమిషనర్లు , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి-విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి**
**సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు-రవాణాశాఖ అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్ష**





ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 21 తరంగాలు : విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, జాతీయ రోడ్డు భద్రతా మాసం--2026లో భాగంగా, రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్ధిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు.ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీ--ఇన్?స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్?లో ఉందని తెలిపారు. ఖమ్మం పరిధిలో484 బస్సుల్లో 320 బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ పూర్తయినట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్?నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా శాఖ ప్రత్యేక ఎన్?ఫోర్స్?మెంట్ డ్రైవ్?లను కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని,విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఎన్?ఫోర్స్?మెంట్ డ్రైవ్?లను కొనసాగిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మేడారం జాతర సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కు సెలవు ఇవ్వాలి

**ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 21, తరంగాలు:కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ సునీల్ కు ఏ ఐ సి టి యు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కు ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు మేడారం జాతర సందర్భంగా బందు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.శ్రీ ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అత్యంత పెద్ద జాతర మేడారం జాతర అని అట్లాంటి జాతర కు కార్మికులు పోయి రావడానికి అత్యంత కీలకమైన తేదీ లు 28 -శ్రీ1-శ్రీ2026 నుండి 30-శ్రీ1-శ్రీ 2026 రోజు వరకు వ్యవసాయ మార్కెట్ ను బందు చేయగలరని ఆ విధంగా మార్కెట్ పాలకవర్గం కార్మిక సంఘం కోరిన విధంగా పరిశీలించి బందు ఇవ్వాలని కోరడమైనది.శ్రీఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొన్నవారు:శ్రీసామ వెంకన్న,శ్రీ బోడ వీరన్న నాయక్,శ్రీ సోమారపు యాకన్న,శ్రీదుగ్గిరాల వెంకన్న,శ్రీసింగిరెడ్డి కర్ణాకర్,శ్రీఅందే భాస్కర్,శ్రీ ఆంగోత్ కృష్ణ,శ్రీ శ్రీను,శ్రీ రాజు,శ్రీ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

**అల్పుగొండ సావిత్ర ఐద్వా మండల కార్యదర్శి.**



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, జనవరి.21, తరంగాలు:బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో హైదరాబాదులో జరిగే14వ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం,( ఐద్వా) వాల్ పోస్టర్లు కేసముద్రం ఐద్వా మండల కార్యదర్శి అల్పుగొండ సావిత్ర విడుదల చేసినారు. ఈ సందర్భంగా అల్పుగొండ సావిత్ర మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు హైదరాబాదులో జరిగే ఐద్వా జాతీయ మహాసభలకు దేశంలోని నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు జాతీయ మహాసభలకు హాజరవుతున్నారని కేసముద్రం మండలం నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ సుజాత జల్లె పద్మ కొమ్ము సుకన్య వల్లందాస్ ప్రమీల పందుల రాజేశ్వరి ఉబ్బపల్లి సాయమ్మ కొమ్ము పెద్ద కనకమ్మ కొమ్ము కళమ్మ వల్లందాస్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...
గురువారం 22 జనవరి 2026

# విద్యార్థుల్లో మానసిక దృఢత్వం,జీవన నైపుణ్యాల పెంపుదలకు 'స్ఫూర్తి' కార్యక్రమం



**వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**నర్సంపేట సాంఘిక సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**



వరంగల్ ప్రతినిధి,21 జనవరి, తరంగాలు: విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధి, మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు.బుధవారం నర్సంపేట సాంఘిక సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ డా. సత్య శారద, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలతలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ దాదాపు మూడు గంటల పాటు విద్యార్థులతో గడుపుతూ, వారితో ముచ్చటించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ లక్ష్యాన్ని సాధించాలని భావిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకొని, క్రమశిక్షణతో, ఆసక్తితో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని కలెక్టర్ సూచించారు.మానసిక దృఢత్వాన్ని పెంపొందించే రెండు షార్ట్ ఫిలింలను విద్యార్థులతో కలిసి వీక్షించిన అనంతరం, అందులోని నీతి, సందేశాలను విద్యార్థుల ద్వారా రాబట్టారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూనిసెఫ్, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాల అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు.
విద్యార్థులు భయాన్ని జయిస్తే ఏదైనా సాధించగలరని, జిల్లా స్థాయిలో పిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని చెప్పారు. ధైర్యం లోపించడం వల్లనే కొంతమంది విద్యార్థులు తమ పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నారని, సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే నిజమైన సృజనాత్మకత వెలువడుతుందని పేర్కొన్నారు.ఆరోగ్యకరమైన భవిష్యత్ పౌరులను తయారు చేయడానికి శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని 111 ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిపుణులతో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీ పరిస్థితులు, అడ్డంకులు, సవాళ్లు, ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకునే అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.విద్యార్థుల్లో భయాన్ని తొలగించి, వారిని మరింత సృజనాత్మకంగా, తెలివైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.అంతకుముందు కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, ఫిర్యాదుల పెట్టె, మధ్యాహ్న భోజన పథకం, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. విద్యార్థులు తమ సమస్యలను నేరుగా ఫిర్యాదుల పెట్టెలో తెలియజేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన, రుచికరమైన భోజనం అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బ్లాంకెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఇది చట్టబద్ధమైన నిబంధనతో పాటు ప్రాణ రక్షణకు అవసరం
- కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలి
- చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చు
- మత్తును వదిలి మైదానాలకు చేరుకోవాలి
- యువతకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపు
- పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, సిపి సన్ ప్రీత్ సింగ్







హన్మకొండ ప్రతినిధి, జనవరి 21,తరంగాలు:రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని ఎమ్మెల్యే నాగరాజు, సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.హన్మకొండ జిల్లా భీమారం ఎస్వీఎస్ స్కిల్ స్ట్రోక్ స్కూల్ లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తొలుత 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు కు స్కూల్ యాజమాన్యం వారు మరియు పోలీస్ అధికారులు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూముఖ్యంగా విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ రూల్స్?పై అవగాహన కల్పించాలని సూచించారు..ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. అలాగే కారులో ప్రయాణం చేసే వారు డ్రైవర్?తో పాటు ప్రయాణికులు కూడా సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రస్తుత సమాజంలో యువత చెడు వ్యసనాలు,గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలకు, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తాయని చెప్పారు. విద్యార్థులు,యువత ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని,ఆరోగ్యవంతమైన యువతే రాష్ట్రానికి బలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ దిశగా క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.యువత, విద్యార్థులు మత్తును వదిలి మైదానాలకు చేరుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, ఇవే భవిష్యత్తులో యువతను ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ట్రాఫిక్ విభాగం సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి అధికారులు

# సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




హనుమకొండ ప్రతినిధి, జనవరి 21,తరంగాలు: మహాశివరాత్రి పర్వదినానికి అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పూర్తిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ఫిబ్రవరి 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, వేద పండితులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేయి స్తంభాల దేవాలయం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సరఫరా లో ఎక్కడ కూడా అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భక్తులకు ఏ చిన్న సమస్య తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గతంలో చేసిన ఏర్పాట్ల కంటే ఈ ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లును సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేవిధంగా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. టెండర్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేసి విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్, మున్సిపల్, పోలీస్, తదితర శాఖల ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వేయి స్తంభాల దేవాలయంలో తాగునీటి సరఫరా చేస్తామని, తాత్కాలిక టాయిలెట్ల నిర్మాణ పనుల ప్రతిపాదనలు తయారు చేశామని, వాటిని పూర్తి చేస్తామన్నారు. వేయి స్తంభాల దేవాలయం, మెట్టుగుట్ట ఆలయాల వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ చేపడుతామన్నారు. దేవాదాయ శాఖ ఉప కమిషనర్ రామల సునీత మాట్లాడుతూ హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయం, మడికొండలోని మెట్టు రామలింగేశ్వర ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలకు దేవాదాయశాఖ తరఫున భక్తుల దర్శనం నిమిత్తం ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వేయి స్తంభాల దేవాలయం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఐదు రోజులపాటు జరుగుతాయని, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, డిఆరచవతీతీచ వైవి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఏసిపి నరసింహారావు, విద్యుత్ శాఖ ఎసచవతీతీచ మధుసూదన్, ఇతర శాఖల అధికారులతో పాటు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# బోర్ మోటర్ ప్రారంభించిన మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి

రాయపర్తి, జనవరి 21,తరంగాలు :పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకురాయపర్తి మండలంలోని కేశవపురం,మరియు జేతురాం గ్రామాలలో ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు ఎంపీ నిధులతో మంజూరైన బోర్ మోటర్ ను రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోపాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు,జేతురాం తండా గ్రామ సర్పంచ్ గూగులోత్ స్వప్న విజయ్ నాయక్, కేశవపురం గ్రామ సర్పంచ్ గుజే సుధాకర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్,జేతురం తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్,జేతురం తండా ఉపసర్పంచ్ రవి నాయక్, మైలారం గ్రామ ఉపసర్పంచ్ లేతకుల రత్నాకర్ రెడ్డి, రాయపర్తి గ్రామ ఉపసర్పంచ్ మచ్చా రమేష్,మండల నాయకులు ఎండీ ఉస్మాన్,లకావత్ భాస్కర్,గుగులోతు యాకుబ్,పీరాని ప్రవీణ్, నరేందర్ కేశవపురం గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుముల రాజశేఖర్,సంతోష్,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



